హా–హా కారాలను జై – జై కారాలుగా చేస్తుంది. శాంతిశక్తి సదా మీ మెడలో సఫలతా వరమాలలను వేస్తుంది. జై– జై కారాలు కూడా వచ్చాయి, మాలలు కూడా పడ్డాయి ఇక ఏమి మిగిలి ఉంది? అన్నీ అయిపోయాయి కదా! కనుక మీరు ఎంత ఉన్నతమైనవారో విన్నారు కదా? ఈ ఉన్నతమైన శక్తిని తక్కువగా  కార్యంలో ఉపయోగిస్తున్నారు.

వాచా ద్వారా బాణం వేయడం వచ్చింది, ఇప్పుడు శాంతి యొక్క బాణం వేయండి. దీని ద్వారా ఇసుక భూమిలో కూడా పచ్చదనం తీసుకురాగలరు. ఎంత కఠినపర్వతం అయినా నీటిని పుట్టించవచ్చు. వర్తమాన సమయంలో శాంతిశక్తిని ప్రత్యక్షంలోకి తీసుకురండి. మధువనభూమి కూడా ఎందుకు ఆకర్షిస్తుంది? శాంతి యొక్క అనుభూతి అవుతుంది అందువలనే కదా! అదేవిధంగా **నలువైపుల సేవాకేంద్రాలను మరియు కుటుంబ స్థానాలను శాంతికుండంగా తయారు చేసుకోండి. అప్పుడు నలువైపుల యొక్క శాంతి కిరణాలు విశ్వంలోని ఆత్మలను శాంతి యొక్క అనుభూతి వైపుకి ఆకర్షితం చేస్తాయి.** అయస్కాంతంగా అవుతాయి. **ఈ విధమైన సమయం కూడా రానున్నది – మీ యొక్క అన్ని స్థానాలు శాంతిని ప్రాప్తింపజేసే స్థానాలుగా అయిపోతాయి, మీరు వెళ్ళవలసిన అవసరం ఉండదు, వారికి వారే మీ దగ్గరికి వస్తారు. కానీ ఎప్పుడైతే అందరిలో సంకల్పం, మాట, కర్మలో శాంతి యొక్క మహాన్ శక్తి నిరంతరం ఉంటుందో అప్పుడే అందరు ఆకర్షితం అయ్యి వస్తారు. అప్పుడే మాస్టర్ శాంతిదేవ్‌గా అవుతారు.** కనుక ఇప్పుడు ఏమి చేయాలో అర్థమైందా? మంచిది.

సదా స్వస్వరూపం, స్వధర్మం, స్వదేశం యొక్క స్మృతి స్వరూపంగా, శాంతి మూర్తిగా అయ్యి సదా శాంతి శక్తి ద్వారా సర్వులను శాంతిస్వరూపంగా చేసేవారికి, శాంతిసాగరుని యొక్క శాంతి అలలలో తేలియాడుతూ అనేకులకు ధర్మాత్మ, మహాన్ ఆత్మగా అయ్యేవారికి, ఇటువంటి శాంతిస్వరూప శ్రేష్ఠ పుణ్యాత్మగా అయ్యే వారికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విజయీమాలలో నెంబర్ రావడానికి ఆధారం ..... 16-11-81

అవ్యక్త బాప్‌దాదా తన యొక్క విజయీరత్నాలైన పిల్లలతో మాట్లాడుతున్నారు:–

ఈరోజు బాప్‌దాదా తన గారాభమైన శ్రేష్ఠ ఆత్మలను తిరిగి మరలా కలుసుకునేటందుకు వచ్చారు. ఇదే సమయంలో, ఇదే రూపంలో ఎన్నిసార్లు బాబాని కలుసుకున్నారు – స్మృతి వస్తుందా? అనేక సార్లు బాబాని కలుసుకున్న స్పష్టమైన స్మృతి అనుభవంలోకి వస్తుందా? జ్ఞానం ఆధారంగా లేదా సృష్టి చక్రం యొక్క లెక్కతో అర్థం చేసుకుంటున్నారా లేక అనుభవం చేసుకుంటున్నారా? ఎంత స్పష్టంగా అనుభవం చేసుకుంటారో అంత శ్రేష్ఠ ఆత్మగా అవుతారు. వర్తమానంలో సర్వ ప్రాప్తులతో మరియు భవిష్యత్తులో శ్రేష్ఠ ప్రాప్తికి అధికారి ఆత్మగా ఉంటారు. ఈ అనుభవం ఆధారంగా మీకు మీరు తెలుసుకోవచ్చు – ఆత్మనైన నాకు విజయీమాలలో ఏ నెంబర్ ఉంది? వర్తమాన సమయంలో బాప్‌దాదా కూడా పిల్లల యొక్క పురుషార్థం మరియు ప్రాప్తిననుసరించి నెంబరువారీగా స్మృతి చేస్తున్నారు అంటే స్మరణ చేస్తున్నారు. వర్తమానంలో – స్మృతి లేదా స్మరణ యొక్క మాల మరియు స్మృతిచిహ్నంలో – విజయీమాల అంటే వైజయంతీ మాల. ఈ రెండు మాలలలో మీ నెంబరు


Created by Universal Document Converter

ఏమిటో మీకు తెలుసా? మీ నెంబరు ఏమిటో మీకే తెలుసా లేక బాప్‌దాదా చెప్పాలి అంటారా? బాప్‌దాదాకి అయితే తెలుసు మరియు మీకు కూడా తప్పకుండా తెలుసు కదా! బయటికి వర్ణన చేసినా, చేయకపోయినా లోపల అయితే తెలుసు కదా? అవునంటారా, కాదంటారా? ఇప్పుడు ఒకవేళ బాప్‌దాదా నెంబర్ చెప్పమంటే మీ నెంబర్ ఇస్తారా లేదా? సంకోచంతో చెప్పకపోవటం అనేది వేరే విషయం. ఒకవేళ మీకు తెలియకపోతే ఏమంటారు? ఇతరులకి ప్రతిజ్ఞ చేసి చెప్తారు, నిశ్చయంతో గట్టిగా చెప్తారు కదా - మాకు 84 జన్మల యొక్క జీవితకథ తెలుసు. ఇలా అందరూ చెప్తున్నారు కదా! 84 జన్మలలో ఈ వర్తమాన జన్మ చాలా శ్రేష్టమైనది కదా! దీనిని తెలుసుకోలేరా? నేనెవరు? అనేది ప్రశ్న గురించి మంచిగా తెలుసుకున్నారు కదా? అలాగే ఇది కూడా ఏమిటి? నేనెవరు (నెంబరు) అనే ప్రశ్నే. దీనిని తెలుసుకునే పద్ధతిచాలా సహజం. ఒకటి - స్మృతి యొక్క మాల. ఎవరు, ఎంత స్నేహంతో, ఎంత సమయం బాబాని స్మృతి చేస్తారో అంతగా మరియు అంత స్నేహంతోనే బాబా కూడా స్మృతి చేస్తారు. అంటే మీరు బాబాని ఎంత స్మృతి చేస్తున్నారో ఆ లెక్కనుబట్టి వర్తమాన బాప్‌దాదా యొక్క స్మృతి మాలలో మీ నెంబర్ ఏమిటో తెలుసుకోవచ్చు. ఒకవేళ సగం సమయం స్మృతి ఉంటుంది లేక 50% లేక 75% ఉంటే దాని ఆధారంగా ఆలోచిస్తే, 50% స్నేహం మరియు సగం సమయం స్మృతి ఉంది కనుక మాలలో కూడా సగంమాల సమాప్తి అయిపోయిన తర్వాత వస్తారు. ఒకవేళ స్మృతి నిరంతరం మరియు సంపూర్ణ స్నేహంతో, బాబా తప్ప ఇంకెవ్వరు లేరు అనే దృష్టితో, సదా బాబా మరియు మీరు ఈ విధంగా కంబైండ్‌గా స్మృతి చేస్తే మాలలో కూడా కంబైండ్ పూసతో పాటు మీరు కూడా వెనువెంట కంబైండ్‌గా ఉంటారు. ఇలా మాలలో కూడా నెంబరువారీగా ఉంటారు. ఏవిధంగా అయితే లౌకికచదువులో కూడా ఫస్ట్, సెకండ్, థర్డ్ డివిజన్ ఉంటుందో అదేవిధంగా ఇక్కడ కూడా మహారథులు, గుఱ్ఱపుసవారీలు మరియు కాలిబలం అనే మూడు డివిజన్‌లు ఉన్నాయి.

మొదటి డివిజన్ - సదా ఫస్ట్ అంటే ఎగిరేకళలో ఉంటారు. ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో బాబా యొక్క తోడుని, సహయోగాన్ని, స్నేహాన్ని అనుభవం చేసుకుంటారు. సదా బాబా యొక్క తోడు మరియు చేతిలో చేయి ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు. సహయోగం ఇవ్వండి అని బాబాని అడుగరు. సదా స్వయాన్ని సంపన్నంగా అనుభవం చేసుకుంటారు.

రెండవ డివిజన్ - ఎక్కేకళను అనుభవం చేసుకుంటారు కానీ ఎగిరేకళని అనుభవం చేసుకోరు. ఎక్కేకళలో వచ్చేటువంటి విఘ్నాలను దాటడానికి అప్పుడప్పుడు ఎక్కువ, అప్పుడప్పుడు తక్కువ సమయాన్ని ఉపయోగిస్తారు. ఎగిరేకళలో ఉండేవారు పై నుండి క్రాస్ చేస్తారు అందువలన అసలు విఘ్నమే రాలేదు అన్నట్లుగా అనుభవం చేసుకుంటారు. విఘ్నాలను విఘ్నాలుగా కాదు, మార్గమధ్య దృశ్యాలుగా అనుభవం చేసుకుంటారు. ఎక్కేకళలో ఉండేవారు, ఆగిపోరు కానీ విఘ్నం వస్తుంది వాటిని దాటుతారు. వీరు విఘ్నం యొక్క అనుభవం చేసుకుంటారు కనుక లేశమాత్రంగా అప్పుడప్పుడు ఆ విఘ్నాలను దాటడంలో అలసట లేదా బలహీనంగా అయినట్లు అనుభవం చేసుకుంటారు.

మూడవ డివిజన్ - వీరి గురించి తెలిసిపోయి ఉంటుంది. ఆగిపోవటం తిరిగి నడవటం మరియు అరవటం. అప్పుడప్పుడు నడుస్తారు, అప్పుడప్పుడు అరుస్తారు. స్మృతి యొక్క శ్రమలో ఉంటారు. ఎందుకంటే సదా కంబైండ్‌గా ఉండరు. సర్వ సంబంధాలను నిలుపుకునే ప్రయత్నంలో


Created by Universal Document Converter

ఉంటారు. సదా పురుషార్థంలోనే నిమగ్నమై ఉంటారు. వీరు ప్రయత్నంలో ఉంటారు మరియు వారు (ఫస్ట్ నెంబరు) ప్రాప్తిలో ఉంటారు.

కనుక ఇప్పుడు దీని ద్వారా అర్థమైందా - నా నెంబరు ఏమిటి? మాల యొక్క ఆదిలో ఉన్నానా అంటే ఫస్ట్ డివిజన్‌లో ఉన్నానా లేక మాల యొక్క మధ్యలో అంటే రెండవ డివిజన్‌లో ఉన్నానా లేక మాల యొక్క అంతిమంలో అంటే మూడవ డివిజన్‌లో ఉన్నానా అనేది తెలుసుకున్నారు కదా? స్మృతి మరియు విజయం ఆధారంగా మిమ్మల్ని మీరు తెలుసుకోవచ్చు. అయితే తెలుసుకోవటం కష్టమా లేక సహజమా? ప్రతి ఒక్కరి నెంబర్ తీయమంటే తీయగలరు కదా?

బాప్‌దాదా సదా అమృతవేళ నుండి పిల్లల యొక్క మాలను స్మరించటం మొదలు పెడతారు. ప్రతీ ఒక్క రత్నం యొక్క లేదా మణి యొక్క విశేషతను చూస్తారు. అలాగే అమృతవేళ సహజంగానే మిమ్మల్ని మీరు కూడా పరిశీలించుకోగలరు. స్మృతి శక్తి ద్వారా, బాబాతో సంబంధం యొక్క శక్తి ద్వారా స్పష్టంగా ఆత్మిక టీ.విలో చూసుకోవచ్చు - బాప్‌దాదా నన్ను ఏ నెంబర్‌లో జ్ఞాపకం చేస్తున్నారు. దీని కొరకు విశేషంగా - బుద్ధి లైన్ చాలా స్పష్టంగా ఉండాలి. స్పష్టంగా లేకపోతే స్పష్టంగా చూడలేరు.

ఇప్పుడు అయితే సమయం సమీపంగా ఉన్న కారణంగా స్వయాన్ని బాబా సమానంగా అంటే సమానత ద్వారా సమీపతను తీసుకురండి. సంకల్పం, మాట, కర్మ, సంస్కారం మరియు సేవ అన్నింటిలో బాబా సమానంగా అవ్వటం అంటే సమీపంగా రావటం. వెనుక వచ్చిన వారు అయినా, ముందు వచ్చిన వారు అయినా సమానత ద్వారా సమీపంగా రాగలరు. **ఇప్పుడు అయితే అందరికీ అవకాశం ఉంది. సీట్లు నిర్ణయించబడలేదు మరియు ఈల మ్రోగలేదు. అందువలన ఎవరు కావాలనుకుంటే వారు కావచ్చు. బాగా ఆలశ్యం అయిపోయింది అనే బోర్డు ఇప్పుడు ఇంకా పెట్టలేదు.** అందువలన ఏం చేస్తారు? మంచిది.

ఈ విధంగా సదా బాబాతో పాటు ఉండేవారికి, ప్రతి సంకల్పం, మాట, కర్మలో బాబా సమానంగా అంటే బాబాకి దగ్గరగా ఉండే రత్నాలకు, సదా సఫలతా స్వరూపులకు, విజయీ మాలలోని సమీప రత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంపూర్ణత యొక్క సమీపతకు గుర్తు......18-11-81

సదా మనస్సుతో సంతోషంగా ఉండే మరియు అదృష్టవంతులైన పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు మనోభిరాముడైన బాబా తన హృదయసింహాసనాధికారి పిల్లలతో మనస్సు యొక్క విషయాలు మాట్లాడేటందుకు వచ్చారు. మనోభిరాముని యొక్క మనస్సులో ఏ ఒక్క విషయం ఉంటుంది అనేది పిల్లలందరికీ తెలుసు. సదా సర్వులకు విశ్రాంతిని ఇచ్చే మనోహరమైన పిల్లలే సదా బాబా మనస్సులో ఉంటారు. బాబా మనస్సులో పిల్లలందరి గురించి ఒక విషయం ఉంది - ప్రతి ఒక్క బిడ్డ విశేష ఆత్మ మరియు విశ్వానికి యజమానిగా అవ్వాలి. విశ్వరాజ్యభాగ్యానికి అధికారిగా అవ్వాలి. ప్రతి ఒక్క పిల్లవాడు ఒకరి కంటే ఒకరు శ్రేష్ఠంగా అలంకరించబడి, గుణసంపన్నంగా, శక్తి సంపన్నంగా నెంబర్‌వన్‌గా అవ్వాలి. ప్రతి ఒక్కరి విశేషత ఒకరి కంటే

Created by Universal Document Converter